


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 26- ఏప్రిల్ - 2024




RAMBABU MEDIA HOUSE
Complete Cinema Package
BEST PRICE

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B, Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
amazon prime video | hungama | MX PLAYER | airtel xstream | Vi
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES | URVASI

www.cinemaabazar.com

సేవా భారత్


# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 26- ఏప్రిల్ - 2024


## 'ఆ ఒక్కటీ అడక్కు' అందరూ కనెక్ట్ అయ్యే కథ: నిర్మాత రాజీవ్ చిలక




'పెళ్లి అనేది అందరూ రిలేట్ చేసుకునే అంశం. అలాగే ఈ కథలో కామెడీతోపాటు ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా చాలా ఉంటాయి. అందుకే ఈ కథను మా తొలి సినిమా కథగా ఎంపిక చేసుకున్నాం.' అని రాజీవ్ చిలక అన్నారు. అల్లరి నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడు. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత రాజీవ్ చిలక గురువారం విలేకరులతో ముచ్చటించారు. ' ఈ కథ వినగానే నా మదిలో మెదిలిన హీరో రాజేంద్రప్రసాద్‌గారు. యంగ్‌గా ఉంటే ఈ కథకు ఆయనే పర్‌ఫెక్ట్. ఇప్పుడైతే నరేశ్ తప్ప వేరే ఆప్షన్ లేదు. నరేశ్‌గారికి కూడా ఈ కథ బాగా నచ్చింది. పెళ్లి ఆలస్యమవుతుండటంతో డిప్రెషన్ లోకి వెళ్లిపోతుంటారు కొందరు. ఈ రోజుల్లో ఆర్థికంగా సెటిల్ అవ్వడం కంటే, పెళ్లి అవ్వడం పెద్ద టాస్క్. ఒకప్పుడు చుట్టాలూ, పక్కాలు అందరూ కలిసి సంబంధాలు సెట్ చేసేవారు. ఇప్పుడు వేరే రాష్ట్రంలోనో వేరే దేశంలోనో ఉంటూ, పెళ్లికోసం వెబ్‌సైట్లను ఆశ్రయిస్తున్నారు. వాటిపైనే ఆధారపడిపోతున్నారు. మ్యాట్రీమొనీ సైట్స్ ద్వారా ప్రస్తుతం లక్షల పెళ్లిల్లు జరుగుతు న్నాయి. అలా ఒక్కటైన జంటల్లో చాలామం దికి ఒకరి గురించి ఒకరికి తెలీదు. ఈ నేపథ్యంలో హ్యూమర్, ఎమోషన్స్ నడుమ సాగే మంచి కథ ఇది.' అని తెలిపారు చిలక రాజీవ్. 'ఆ ఒక్కటీ ఆడక్కు' టైటిల్‌ని నరేశే సూచించారనీ, పెళ్లి అవ్వక బాధపడుతున్న హీరోను, పెళ్లెప్పుడని అందరూ అడుగుతుంటే.. సహజంగా పలికే డైలాగ్ 'ఆ ఒక్కటీ అడక్కు' అనీ. ఈ కథకు ఈ టైటిల్ యాప్ట్ అనీ, పైగా నరేశ్‌గారి నాన్నగారి సూపర్‌హిట్ సినిమా టైటిల్ కావడంతో ఆ సెంటిమెంట్ కూడా కలిసొచ్చిందని రాజీవ్ చిలక చెప్పారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ మనసు పెట్టి పనిచేశారనీ, రెండున్నర గంటల పాటు అందర్నీ కడుపుబ్బ నవ్వించే సినిమా ఇదని చిలక రాజీవ్ నమ్మకం వెలిబుచ్చారు.

## "సహ్యా" మైథలాజికల్ చిత్ర ఫస్ట్ లుక్ హీరో అర్జున్ చేతులమీదుగా విడుదల !!!



సుధా క్రియేషన్స్ బ్యానర్ పై మౌనిక రెడ్డి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం సహ్యా. సుధాకర్ జుకంటి, భాస్కర్ రెడ్డిగారి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో యాస రాకేష్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను హీరో అర్జున్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లా డుతూ... "కొత్త కాన్సెప్ట్ తో రాబోతున్న సహ్యా సినిమా పోస్టర్, టైటిల్ అద్భుతంగా గా ఉన్నాయి, మంచి కాన్సెప్ట్ తో వస్తోన్న ఫీమేల్ లీడ్ సినిమాలు బాగా సక్సెస్ అవుతున్నాయి, అదే విధంగా ఈ సహ్యా సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్న అన్నారు. సహ్యా సినిమా టీజర్, ట్రైలర్ ను త్వరలో విడుదల చేయబోతున్నట్లు చిత్ర దర్శకుడు యాస రాకేష్ రెడ్డి తెలిపారు ఈ సినిమాలో మెయిన్ లీడ్ లో నటించిన మౌనిక రెడ్డి భీమ్లా నాయక్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది, అలాగే బలగం, రాజాకర్ సినిమాల్లో మంచి ప్రాముఖ్యత ఉన్న పాత్రల్లో నటించిన సంజయ్ కృష్ణ సహ్యా సినిమాలో మరొక లీడ్ గా నటించారు. రవీందర్ రెడ్డి, సుమన్, భాను, నీలేష్, ప్రశాంత్ తదితరులు ఈ మూవీలో ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ మూవికి అరుణ్ కోలుగురి సినిమాటోగ్రఫీ, రోహిత్ జిల్లా సంగీతం సమకూరుస్తున్నారు.

### సితారే జమీన్ పర్ కోసం



స్వీయ దర్శకత్వంలో అమీర్‌ఖాన్ నటించిన 'తారే జమీన్ పర్' (2007) చిత్రం బాక్సాఫీస్ వద్ద చక్కటి విజయాన్ని సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలందుకొంది. ప్రత్యేకమైన మానసిక సమస్యల తో బాధ పడుతున్న పిల్లల పట్ల ప్రేమ పూర్వక వైఖరి అనుసరిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీయాలనే స్ఫూర్తివంత మైన కథాంశంతో అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఇదే తరహా ఇతివృత్తంగా అమీర్‌ఖాన్ తాజాగా 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాడు. వచ్చే నెలలో ఢిల్లీలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది.

## సోషల్ మీడియాను ఊపేస్తున్న 'స్పీడ్220' చిత్రం సాంగ్



విజయలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఫణి కొండమూరి సమర్పణలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ స్పీడ్220. ఈ చిత్రానికి హర్ష బెజగం కథ-కథనం-దర్శకత్వం అందించారు. హేమంత్, గణేష్ ఇద్దరు హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రం లో ప్రీతి సుందర్, జాహ్నవి శర్మ కథానాయ కులుగా నటిస్తు న్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా ఓ స్పెషల్ సాంగ్ విడుదల అయిం ది. ప్రముఖ డాన్సర్ స్నేహ గుప్తా నర్తించిన బెజవాడలో బాలా కుమారి పాట ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది. బెజవాడలో బాలాకుమారి, మిర్యాలగూడలో మీనా కుమారి అంటూ హిట్టు హిట్టు సూపర్ హిట్టు, నా ఫిగర్ కి ఒక్క లైక్ కొట్టు అనే మాస్ బీట్ గాయని గీతామాధురి ఆలపించారు. తన అధ్భుతమైన గాత్రనికి యంగ్ టాలెంటెడ్ డాన్సర్ స్నేహ గుప్తా తోడై డాన్స్ ను ఇరకొట్టింది. సంతోష్ కుమార్ బి రాసిన ఈ పాట కచ్చితంగా ఓ ట్రెండ్ సెట్ చేస్తుంది అని పాట వింటుంటే తెలుస్తోంది. దింతో స్పీడ్ 220 సినిమాపై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇక చిత్రం టైటిల్ లోనే స్పీడ్ ఉంది కాబట్టి, చిత్రాన్ని కూడా ప్రేక్షకులకు స్పీడ్ గా అందించేందుకు షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా హర్ష బెజగం ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. అదేవిధంగా ప్రొడక్షన్ విషయంలో ఎక్కడా తగ్గకుండా చిత్ర నిర్మాతలు ఖర్చుకు వెనకాడకుండా సినిమాను గ్రాండ్ గా రూపొందిస్తున్నారు. అతి త్వరలోనే ఈ చిత్రం అన్ని పనులు ముగించుకుని ప్రేక్షకుల ముందుకు రానుంది.





